## బోయకొండలో శాస్త్రసోక్తంగా చండీహోమం


చండీహోమం నిర్వహిస్తున్న వేద పండితులు

**బోయకొండ(చౌడేపల్లి), జూన్ 14 ప్రభాతవార్త**
శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం చండీహోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదాశీర్వాదం మండ పంలోని భవానీమాత ఉత్సవ విగ్రహం ముందు పండితుల ఆధ్వర్యంలో హోమం ఘనంగా జరిగింది. అమవాస్య సందర్భంగా లోక రక్షణ కోసం హోమాన్ని జరిపించినట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. దంపతులు, భక్తులు హోమాధి కార్యక్రమంలో పాల్గొన్నారు.


# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
సోమవారం 15 జూన్ 2026


## డీఎస్సీ నియామకాలపై తప్పుడు
# ప్రచారాలను నమ్మవద్దు
### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూన్ 14 ప్రభాతవార్త:**
వైసీపీ నేతలు నిజాలను మరుగునపెట్టి రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారు. డీఎస్సీలో అన్ని నియామకాలు నిబంధనల ప్రకారమే జరిగాయి అసత్య ఆరోపణలతో ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం దురదృష్టకరమన్నారు. డీఎస్సీ-2025 నియామ కాలపై గత కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రతి అంశంపై స్పష్టమైన వివరణలు ఇచ్చినప్పటికీ, అదే ఆరోపణలను పదేపదే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని రాయ చోటి కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు తాజాగా స్పోర్ట్స్ కోటాలో టెట్ అర్హత లేకుండానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి డీఎస్సీ పోస్టులు కేటాయించారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి స్పష్టం చేశారు. బాధ్యతాయుత పదవులు నిర్వహించిన వ్యక్తులే ఇటువంటి తప్పుడు ప్రచారానికి పాల్పడటం విచారకరమన్నారు. డీఎస్సీ-2025లో మొత్తం 15,941 మంది నియమితులయ్యారని, వారిలో 7,955 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. మాజీ సైనికులు, దివ్యాంగులు, వివిధ రిజర్వేషన్ వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 372 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో బీసీలు 50 శాతం, ఎస్సీలు 30 శాతం, ఎస్టీలు 8 శాతం, ఓసీలు 12 శాతం ఉన్నారని వివరించారు. ఓసీ వర్గానికి చెందిన వారిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం 9 మంది మాత్రమే ఉన్నారని, అదే కోటాలో కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు ముస్లిం వర్గాలకు చెందిన అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. అన్ని నియామకాలు పూర్తిస్థాయి అర్హతలు, నిబంధనలు, రోస్టర్ విధానాలకు అనుగుణంగానే జరిగాయని స్పష్టం చేశారు. పూర్తి అర్హతతో ఎంపికై ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న వారిపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా వారి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం సరికాదన్నారు. సమాజంలో కల్లోలం సృష్టించేలా అసత్య ప్రచారాలు చేయడం క్షంతవ్యం కాదని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన మంత్రి, అసత్య సమాచారం వ్యాప్తి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

## ఉచిత తాగునీరు పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

## ప్రభుత్వ ఆదేశాలు
# డోంట్ కేర్



- ఎక్సైజ్ అధికారులకు మామూళ్ల మత్తు
- పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ దుకాణాలు
- నెలకు 20 లక్షల మామూలు
- చిత్తూరు నుంచి అక్రమ మద్యం సరఫరా

**రాజంపేట, జూన్ 14 ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వ ఆదేశాలు ఎక్సైజ్ శాఖకు వర్తించవు. బెల్ట్ షాపుల భరతం పట్టండి అంటే పదివేలు ఇస్తే మీ ఇష్టం అంటున్నారు. 24/7 అమ్ముకోండి మా మామూలు మాకు ఇవ్వండి అంటున్నారు. సమయపాలన అంటారా మద్యం ఓనర్ల ఇష్టం. ఎందుకంటే ఓపిక ఉంటే ఎప్పుడైనా అమ్ముకోండి. బార్ల యజమానులైతే ఎక్సైజ్ అధికారులను కేర్ కూడా చేయరు. ఎందుకంటే వారు మరిన్ని ఎక్కువ మామూలు ఇస్తారు కాబట్టి. ఇది రాజంపేట ఎక్సైజ్ అధికారుల తీరు. రాజంపేట పరిధిలోని మద్యం దుకాణాల నుంచి ఎక్సైజ్ అధికారులకు ప్రతినెల 20 లక్షల మామూలు అందుతున్నట్లు తెలిసింది. రాజంపేట మండలంలో ఒక్కో బ్రాందీ షాపు నుంచి 80,000 మామూలు అందుతున్నాయని తెలిసింది.ఎక్సైజ్ తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లకు కూడా ప్రతినెలా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్క బార్ నుంచి 50 వేలు పైబడి వసూలు చేస్తున్నారని తెలుస్తోంది.గ్రామంలో మద్యం బెల్ట్ దుకాణాలు అధికారికంగానే వెలిశాయి. గ్రామాన్ని బట్టి రెండు మద్యం దుకాణాలు కూడా పనిచేస్తున్నాయి. ఒక్కో బెల్ట్ దుకాణానికి 10,000 మామూలు ఇస్తున్నారని సమాచారం .దీని వల్ల తనిఖీలు దాదాపు లేకుండా పోయాయి. ఉన్నతాధికారులు ఆదేశించిన రోజు నామమాత్రపు కేసులతో చేయి తెలుపుకుంటున్నారు. అది కూడా తమకు తెలియకుండా నడిపే వారిపై కేసులు నమోదు చేసి చేయి దులుపుకుంటున్నారు. రాజంపేట మండలంలో 30 వేలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. చిన్న మండలాలలో 20,000 ,స్థానిక పోలీసులకు 20,000 కడపలోని నిఘాధికారులకు రెండు విభాగాలకు 10,000 చొప్పున ఇస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మద్యం మామూలు బహిరంగం అయిపోయాయి. మమ్మల్ని మూడేళ్ళ ఏమి చేయలేరని అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో తెల్లవారుజామున ఐదు నుంచి మద్యం అందుబాటులో ఉందంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వీరు ఎవరో అధికారులకు తెలిసినా మామూళ్ల ఇస్తుండడంతో పట్టించుకోవడం లేదు. ఇటీవల ఓ మద్యం బెల్ట్ దుకాణం నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు.అదే వ్యక్తి మామూలు పెంచి మరల యధావిధిగా మద్యం విక్రయిస్తున్నాడు. ఇలా ప్రతి మద్యం దుకాణంలో ఇది సర్వదారణమే. కొన్ని దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అదనంగా కూడా వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల సమయం మూసిన తర్వాత క్వార్టర్ బాటిల్ 10 నుంచి 30రూపాయల వరకు రాజంపేట పట్టణంలో బహిరంగంగా బెల్ట్ షాపులు వారు వసూలు చేస్తున్నారు. క్రమం తప్పకుండా ప్రతి నెల మామూలు వసూలు చేస్తున్నడంతో అధికారులు అక్రమాలపై నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే వాటిపై ప్రశ్నించే హక్కు కోల్పోయారు.

## ప్రజల విశ్వాసమే
# టిడిపి ప్రభుత్వానికి బలం
### అభివృద్ధి మా లక్ష్యం
### మంత్రి మండిపల్లి రాంప్రసాద్



**లక్కిరెడ్డిపల్లి జూన్ 14 ప్రభాతవార్త**
ప్రజల విశ్వాసమే టిడిపి ప్రభుత్వానికి బలం అని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దీన్నే పాడు వడ్డిపల్లిలోని అంకమ్మ మారెమ్మ బోనాల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బీ ఎర్రగుడి. దీన్నేపాడు, కోనంపేట, దప్పేపల్లి గ్రామాలకు పెద్ద సాగు ప్రాజెక్టు చిన్న పోతల ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు పనులు చేపట్టి లకిడిపల్లె మండలానికి కాకుండా రామాపురం మండలానికి కూడా సాగునీరు అందిస్తామని ఆయన అన్నారు. ఇప్పటికే లక్కిరెడ్డిపల్లె మండలానికి కోట్ల రూపాయలు మంజూరు చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు నందివాళ్ళపల్లి లక్కిరెడ్డిపల్లికు కొన్ని తరాల నుంచి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడే వారిని 75 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టామని ఆయన అన్నారు అలాగే మూడు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేసే ఉన్నారు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు దీన్నే పాడు వడ్డేపల్లి లో నుంచి కొన్ని కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరి మంత్రి చేత కండవా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి యాదవ్ క్లస్టర్ ఇంచార్జి శంకరపు జయరాం డిసిసిబి డైరెక్టర్ మాజీ పోలిరెడ్డి సుబ్బారెడ్డి లక్కిరెడ్డిపల్లి సింగల్ విండో అధ్యక్షుడు లక్ష్మీరాజు దిన్నపాడు చెరువు చైర్మన్ మోహన్ రెడ్డి టిడిపి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్ సిద్ధ వెంకట్రామిరెడ్డి ధర్మరాజు పీరయ్య టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రేడియేషన్ చికిత్సలో ఎమ్మార్ లైనక్
# సరికొత్త విప్లవం

- క్యాన్సర్ రోగులకు వరం
- యశోదా హాస్పిటల్స్ క్లినిక్ డైరెక్టర్ డా.ఎం.సునీత
- ప్రజలు ఈ అత్యాధునిక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి



**జమ్మలమడుగు, జూన్ 14, ప్రభాతవార్త:**
క్యాన్సర్ మహమ్మారిపై పోరాటంలో రేడియేషన్ చికిత్స సరికొత్త పుంతలు తొక్కుతోందని అందులో భాగంగా ప్రవేశపెట్టిన ఎమ్మార్ లైనక్ టెక్నాలజీ రేడియేషన్ వైద్యంలో ఒక కొత్త యుగానికి నాంది పలికిందని హైదరాబాద్ హైటెక్ సిటీ యశోధా హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డా.ఎం.సునీత పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు ఆర్అండ్బీ బంగ్లా నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అత్యాధునిక సాంకేతికతపై మీడియాకు సమగ్ర వివరాలు వెల్లడించారు. ఎమ్మార్ లైనక్ టెక్నాలజీ ప్రత్యేకతలు ఇవే.. సాధారణంగా రేడియేషన్ థెరపీ అనగానే రోగులలో సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయనే భయాలు ఉంటాయని వాటన్నింటికీ చెక్ పెడుతూ యశోధా హాస్పిటల్స్ ఈ అత్యాధునిక చికిత్సను అందుబాటులోకి తెచ్చిందని డా.సునీత వివరించారు. ఈ సరికొత్త మిషన్లో ఎంఆర్ఐ స్కాన్ మరియు లీనియర్ యాక్సిలేటర్ రెండు కలిసి ఒకే చోట పని చేస్తాయి. ప్రతి రోజూ ట్రీట్మెంట్ ప్రారంభించే ముందు రోగికి ఆటోమేటిక్గా ఎమ్మారై స్కాన్ జరుగుతుంది. దీనివల్ల ఆ రోజు శరీరంలో ట్యూమర్ యొక్క ఖచ్చితమైన ఆకారం, సైజు, స్థానం స్పష్టంగా తెలుస్తాయి. రేడియేషన్ కేవలం ట్యూమర్ ఉన్న ప్రాంతానికే ఇవ్వబడుతుంది. పక్కనే ఉండే ఆరోగ్యకరమైన అవయవాలపై ఎలాంటి ప్రభావం పడదు. సాధారణ రేడియేషన్లో వచ్చే తలనొప్పి, చర్మ సమస్యలు, బలహీనత, వాంతులు, మూత్రం లేదా మోషన్లో రక్తం పడడం వంటి దుష్ప్రభావాలను ఈ టెక్నాలజీతో పూర్తిగా నివారించవచ్చు. సాధారణంగా ఎక్కువ రోజులు సాగే ఈ చికిత్సను ఎమ్మార్ లైనక్ ద్వారా కేవలం 5 రోజుల్లోనే పూర్తి చేయవచ్చు. ఇది రోగులకు శారీరకంగా, మానసికంగా పెద్ద ఉపశమనం, ప్రొస్టేట్, రెక్టల్, యుటరస్, సర్వీక్స్, బ్లాడర్, లంగ్, ప్యాంక్రియాస్, ..మిగతా 2వ పేజీలో

## నీటి ఎద్దడి తీర్చండి..మహాప్రభో
### రోడ్డుపై మహిళలు ఖాళీ బిందెలతో ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**
నీటి ఎద్దడి తీర్చండి మహాప్రభో అంటూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి ఎక్కి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రూరల్ మండలంలోని కోళ్ళబైలు-1 గ్రామ పంచాయితీలో నెలకొన్న నీటి ఎద్దడిపై మహిళలు కోళ్ళబైలు శివాలయం వీధి ఇందిరమ్మ కాలనీ వాసులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నీటి సమస్యతో పాటు గ్రామంలో మౌళిక సమస్యలైనా రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప మాట్లాడుతూ కోళ్లబైలు గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీరు కోసం ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించి కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. నీటి ఎద్దడిపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. గ్రామ పంచాయితీసెక్రటరీ నిర్లక్ష్యం కారణంగానే గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరుపేదలు నివసించే ఈ ప్రాంతంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులు స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ, భాగ్యమ్మ, నారాయణమ్మ, షకీలా, పురుషోత్తం, భవాని, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఆటలో రెండు వర్గాల మధ్య ఘర్షణ కేసు నమోదు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త.**
రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం క్రికెట్ ఆట విషయమై రెండు వర్గాల మధ్యన ఘర్షణ జరిగినది. ఈ విషయమై ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే ధనిరెడ్డి దస్తగిరి రెడ్డి, తప్పెట వెంకటకృష్ణ వర్గాలు మధ్య క్రికెట్ఆట విషయంలో యువకులకు వివాదం తలెత్తి ఘర్షణకు దారి తీసినట్లు, రెండు వర్గాల పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సోలార్ విద్యుత్తు భవిష్యత్తులో ప్రతి ఇంటికి
# ఆదాయ వనరులే
### ఏ.డి. గోవిందరెడ్డి



**తంబళ్లపల్లె జూన్ 14 ప్రభాతవార్త ః**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో సోలార్ విద్యుత్తు కనెక్షన్ తీసుకుంటే భవిష్యత్తులో విద్యుత్ ఆదాతో పాటు ప్రతి కుటుంబానికి సోలార్ ఓ ఆదాయ వనరుగా మారుతుందని విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి సూచించారు. ఆదివారం ఆయన ఏ.ఈ. సురేంద్రతో కలిసి తంబళ్లపల్లె, గోపి దిన్నె సబ్ స్టేషన్లు పరిశీలించి విద్యుత్తు సరఫరాపై ఆరాతీశారు. వర్షాకాలం దృ శ్య విద్యుత్ లైన్ల పై ట్రీ కటింగ్ చేపట్టి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా ముం దస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు , రైతుల విద్యుత్ మోటార్ల వద్ద విద్యుత్ సరఫరా పై ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఎ.డి తం బళ్లపల్లె, ఇట్నేని వారి పల్లితో పాటు పలు చోట్ల సోలార్ విద్యుత్ యూనిట్లను పరిశీలించారు. సోలార్ లబ్ధిదారులు సోలార్తో నిరంతర విద్యుత్ పొందడంతో పాటు బిల్లులు చెల్లించే పని లేకుండా మాకు అదనంగా డబ్బు ఆదా అవుతున్న ట్లు చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ఏ.డి మాట్లాడుతూ మండలంలో విద్యు త్ శాఖ సిబ్బంది లబ్ధిదారులకు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని తద్వారా వారికి లభించే లబ్ధిపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ బిల్లులు సకాలంలో వసూళ్లపై సిబ్బంది దృష్టి సారించాలని విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలో రైతులు, కక్షిదారులు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్ శంకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్త దాతలు సృష్టికర్త బ్రహ్మ దేవునితో సమానం
### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,,



**వేంపల్లి:జూన్ 14, ప్రభాతవార్త :**
ప్రపంచ రక్త దానం దినోత్సవం సందర్భంగా వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు రక్త దాతలను ఘనంగా సన్మానించారు. వేంపల్లి ఆర్య వైశ్య సంఘానికి చెందిన పుల్లకూర గోవర్ధన్ , రాయవరం వెంకట సుబ్బారావు 20 సార్లు రక్తదానం చేసి అనేక మంది ప్రాణాలను కాపాడారు. అంతేకాకుండా అనేకమందిని రక్త దానం చేసే దానికి ప్రోత్సహించి కొన్ని వేల మంది ప్రాణాలను కాపాడారు.వీరిద్దరిని కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ బ్లడ్ గ్రూప్స్ ను కనుగొన్న ఆస్ట్రియన్ శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టీనర్ జన్మదినమైన జూన్ 14 ను ప్రపంచ రక్తదాన దినోత్సవం గా ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని, 2004 నుంచి ఇది అమలులో ఉందని తులసి రెడ్డి అన్నారు.రక్తం యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం, రక్త దాతలకు కృతజ్ఞతలు తెలపడం,రక్తదానం చేసేలా ప్రజలను ప్రోత్సహించడం దీని ఉద్దేశం అన్నారు.ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుంది. 1865 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఆరోగ్యవంతుడైన పురుషుడు మూడు నెలలకు ఒకసారి, ఆరోగ్యవంతురాలు అయిన మహిళ నాలుగు నెలల కోసారి రక్తదానం చేయవచ్చు.అదే సమయంలో రక్తదానం రక్తదాతలకు కూడా ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. గుండెపోటును తగ్గిస్తుంది. రక్తదానం చేయడం వల్ల నీరసం వస్తుందని,శక్తి తగ్గిపోతుంది అనుకోవడం అపోహ మాత్రమే.రక్తదానం వలన మరింత శక్తి వస్తుంది, మరింత ఉత్సాహం వస్తుందని తులసి రెడ్డి అన్నారు.అన్నదానం అన్ని దానాల లోకెల్లా ప్రధానమైనదని ఒకప్పుడు అనేవారు.రక్తదానం అన్ని దానాల లోకెల్లా ప్రధానమైనది అన్నది నేటి మాట. రక్తదాతలు ప్రాణదాతలు. సృష్టికర్త బ్రహ్మ తో సమానం. ప్రతి రక్తదాత ఒక అసలైన హీరో అని తులసి రెడ్డి అన్నారు.రక్తదానం మానవత్వానికి మచ్చుతునక అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాలరామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, బద్రీనాథ్, వే మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధంగా రామాలయం



**కలికిరి, జూన్ 14, ప్రభాతవార్త:** మండలంలోని గుట్టపాలెం పంచాయతీ జంగంపల్లి హరిజనవాడలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రామాలయం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. గ్రామానికి రామాలయం నిర్మాణానికి దేవస్థానం నిధులు మంజూరు చేయాలని గ్రామంలోని ఆలయ దివంగత ఆలయ ధర్మకర్త గుండ్లూరు రామచంద్ర గతంలో ప్రభుత్వానికి విన్నవించి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో ఆలయ నిర్మాణ పనులు కూడా పూర్తి కావడం జరిగింది. ఆలయంలో శ్రీరాములు, లక్ష్మణ, సీతాదేవి, ఆంజనేయస్వామి విగ్రహాలు తీసుకురావడం జరిగింది. రామాలయంలో విగ్రహాలు ప్రతిష్ట చేసి ఆలయ ప్రారంభానికి దివంగత ఆలయ ధర్మకర్త తనయుడు నూతన ఆలయ ధర్మకర్త గుండ్లూరు వెంకటరమణ, గ్రామ పెద్దలు వేణుగోపాల్, శివయ్య, పలువురు గ్రామ పెద్దలు సన్నాహాలు చేస్తున్నారు. అతి త్వరలోనే గ్రామంలో నూతన రామాలయం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిచే ప్రారంభించడానికి ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు. గ్రామంలో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న గ్రామ పెద్దలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు వేణుగోపాల్, శివయ్యలు మాట్లాడుతూ త్వరలో ఆలయం ప్రారంభిస్తామని వారు పేర్కొన్నారు.

# ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

## హెల్పింగ్‌మైండ్స్‌చే రక్తదాన శిబిరం



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని హెల్పింగ్‌మైండ్ కార్యాలయం వద్ద ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హ్యాపీ జర్నీ చిత్రం హీరో హరిహరన్ విచ్చేశారు. ఆయన ముందుగా ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్‌మైండ్స్ బృందం హరిహరన్‌కు శాలువాలతో కప్పి పూలమొక్కతో అభినందించారు. హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థా పకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ రక్తం కొరత వచ్చిన ఏ ప్రాణం పోకుండా గత 14ఏళ్లుగా రక్తదాన శిబిరాలు, రక్తదాన అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తూన్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. మదనపల్లెలో వాలంటీరీ బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్ బాలచంద్రనాయుడు రక్తదాన ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న అబూబక్కర్‌కు దుశ్శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు మంజు, అమీన్, కళ్యాణ్, యశ్వంత్, రమేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# దండు మారెమ్మకు చండీ యాగం



**తంబళ్లపల్లె, జూన్ 14, ప్రభాతవార్త :** తంబళ్లపల్లె మండలం మర్రి మాకులపల్లి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన దండు మారెమ్మ ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండల పూజలో భాగంగా దండు మారెమ్మ అమ్మవారికి ప్రధాన అర్చకుల సారథ్యంలో చండీయాగం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ప్రజలు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి అనంతరం దీలు బాణాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలంకరణ, బాణ సంచా, ప్రత్యేక వాయిద్య బృందాలు, భజనలు , కోలాటాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

# వెల్ విషర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## 23 మంది రక్తదానం



**మదనపల్లె క్రైం, జూన్ 13 ప్రభాతవార్త.** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని వెల్ విషర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వెల్ విషర్స్ నిర్వాహకులు గిరీష్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారు ఫ్రెండ్స్ టూ సపోర్ట్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా నేరుగా రక్తదాతలను సంప్రదించవచ్చని, దాతలు ఇందులో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బందితో పాటు వెల్ విషర్స్ సభ్యులు రెడ్డి శేషు, భాను ప్రకాష్, అరుణ్, మంజునాథ్, ధర్మనందన్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో ఉత్సాహంగా సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ




**మదనపల్లె క్రైం, జూన్ 14, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు ఆదివారం మదనపల్లెలో సండేస్ ఆన్ సైకిల్ ర్యాలీ అత్యంత ఉత్సాహంగా జరిగింది. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బి.సెంట్ సర్కిల్ వరకు కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని నిత్య జీవితంలో వ్యాయామం, సైక్లింగ్ వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఫిట్‌నెస్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు.

# రక్తదాన కరపత్రాలు ఆవిష్కరణ




**కడప, జూన్ 14, ప్రభాతవార్త :** యువత 18 సంవత్సరాలు నుండి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా పెన్షన్ ల సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు అన్నారు. జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన ప్రచార సేవకుడు అబ్దుల్ రాయల్ కరిముల్లా తయారు చేసిన రక్తదానం కరపత్రాలను ఆదివారమున వారి కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు ప్రధాన కార్యదర్శి నాగ మునిరెడ్డిలు విడుదల చేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం ఒకరికి ప్రాణదానము అని కావున ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబేపల్లె నల్లగంగమ్మ తల్లి ఆలయంలో భక్తుల కిటకిట

## భక్తి పారవశ్యంలో మునిగిన ఆలయ ప్రాంగణం

**సంబేపల్లి జూన్ 14 ప్రభాతవార్త:** సంబేపల్లె గ్రామంలో వెలసిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తి ఉత్సాహంతో ఉప్పొంగిపోయింది. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పొరుగుజిల్లాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా శరణు ఘోషలు, గంటల మ్రోగులు, హారతుల కాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల రాకతో ఆలయానికి వచ్చే రహదారి మార్గాలు కూడా సందడిగా మారాయి. ఈ సందర్భంగా శెట్టిపల్లె గ్రామం, గాండ్లపల్లెకు చెందిన భజన బృందం భక్తి భావంతో భజనలు, భక్తిగీతాలు ఆలపించి వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మిక రసంతో నింపింది. వారి గానం భక్తుల మనసులను కదిలిస్తూ ఆలయ ప్రాంగణాన్ని భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. మొత్తంగా ఈ ఆదివారం ఉత్సవ వాతావరణం నల్లగంగమ్మ తల్లి ఆలయాన్ని భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మిక ఆనందానికి నిలయంగా మార్చింది.



# సరికొత్త విప్లవం

మొదటి పేజీ తరువాయి

బ్రెయిన్ ట్యూమర్ల వంటి క్లిష్టమైన క్యాన్సర్లకు ఈ టెక్నాలజీ అద్భుతంగా పని చేస్తోంది. ముఖ్యంగా బ్రెయిన్ ట్యూమర్లలో మిల్లీమీటర్ నస్థాయిలో రేడియేషన్‌ను ఖచ్చితత్వంతో ఇవ్వగలుగుతున్నాం. దేశంలోనే తొలిసారిగా రెండేళ్ల క్రితం యశోదా హాస్పిటల్స్ దీనిని ప్రవేశపెట్టి విజయవంతంగా సేవలందిస్తుందని డా.ఎం.సునీత తెలిపారు.

**వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి : దేవగుడి నారాయణరెడ్డి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యంత అరుదుగా లభించే ఇలాంటి అత్యాధునిక సాంకేతిక వైద్యం తెలుగు ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు, పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తక్కువ ఖర్చుతోనే మెరుగైన, అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను పొంది ఆరోగ్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యశోదా హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) మార్కెటింగ్ మేనేజర్ మధుసూదన్, టీంలీడర్ హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం

## అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :** రెడ్డి విద్యార్థుల సంక్షేమమే ధ్యేయమంటూ ఆసంఘం అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం రెడ్డిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవ తరతి, ఇంటర్‌మీడియట్‌లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు రెడ్డిసంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు నగదుతో పాటు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణిస్తేనే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందన్నారు. రెడ్డి కులానికి చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాబోయే కాలంలో మరింత ప్రోత్సాహకరంగా విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రోత్సాహక బహుమతులు తీసుకొన్న విద్యార్థులు భవిష్యత్తులో మరింత రాణించాలన్నారు. అనంతరం రోజా హోటల్ నిర్వాహకులు నాగభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాదిలో అన్నమయ్య జిల్లాలో అత్యధికంగా మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు రెడ్డిసంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైరెపర్సన్ మనూజారెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కోశాదికారి రామక్రిష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు దేవంద్రరెడ్డి, దివ్యభారతి ప్రసాద్‌రెడ్డి, దయ్యాల మల్‌రెడ్డి, సురేంద్రరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, ముఖ్య అతిధి ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, సిద్దార్థ కళాశాల వెంకటరెడ్డి, ఆవుల విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుంచి ఒంగోల్ త్రిబుల్ ఐటీకి నందిని ఎంపిక



**లక్కిరెడ్డిపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:** లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న నందిని 600/550 మార్కులు సాధించి ఒంగోల్ త్రిబుల్ ఐటీకి ఎంపికయింది నందిని అక్కిరెడ్డిపలి బాలికల పాఠశాలలో చదువుతూ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉన్నది మంచి ఫలితాలు సాధించి త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల బాలికల ప్రధాన ఉపాధ్యాయుడు మొహిద్దిన్ తెలిపారు. సందర్భంగా నందిని మాట్లాడుతూ త్రిబుల్ ఐటీలు బాగా చదివి గొప్ప ఇంజనీరు అవుతానని ఆమె తెలిపారు. చక్రాయపేట మండలం బి ఎర్రగుడి తండాకు చెందిన నందిని లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ బాలికల వసతిగృహంలో చదువుకుంటూ ఎంపికైందని ఆమె తెలిపారు విద్యార్థి ఎంపిక పట్ల ఎంపిక పట్ల తల్లిదండ్రులు వార్డెన్ సావిత్రి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# గిరిజన పరిరక్షణ సంక్షేమమే ధ్యేయం

## రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున



**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :** ఏకలవ్య గిరిజన పరిరక్షణ సంక్షేమమే ధ్యేయమంటూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల మల్లికార్జున తెలిపారు. ఆదివారం పట్టణంలోని టౌన్‌హాలులో ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల మల్లికార్జున ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి రాష్ట్రంలోని ఎరుకుల, యానాది, బంజార, ఎస్‌టి కులస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కులాలకు చెందిన కులస్థులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. అన ర్హులకు అందజేసిన ఎస్‌టి సర్టిఫికెట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. నకిలీ గిరిజన కుల సర్టిఫికెట్లను జారీ చేస్తున్న కులసంఘాలను రద్దు చేయాలని కోరారు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులపై సమగ్రంగా విచారణచేసి పేద దళిత గిరిజనులకు న్యాయం చేయాలని విన్నవించారు. ఎస్‌సి హాస్టల్‌లో గిరిజన విద్యార్థుల సంరక్షణ విషయంపై ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని కోరారు. బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిఎస్‌పి వరప్రసాద్, దేవరకొండ శంకర్‌రావు, నీలంసత్యం, నాగేంద్ర నాయక్, మాజీ బ్యాంకు మేనేజర్ కోణయ్య, గోపాల్, చలపతి, ప్రసాద్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 18 నుండి వైభవంగా ప్రారంభం కానున్న

# శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**ఈనెల 18 నుండి 23 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు**

**స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి ఆలయ ఈవో కృష్ణయ్య**

**బద్వేల్ అర్బన్ జూన్ 14 ప్రభాతవార్త :** బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవములు ఈనెల 18,వ తారీకు గురువారం నుండి 23,వ తారీకు మంగళవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో కృష్ణయ్య, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఆరవ సుబ్బారెడ్డి తెలిపారు, స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఈవో కృష్ణయ్య ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను ఆలయ ట్రస్ట్ బోర్డు వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు, స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 18,వ తారీకు గురువారం నవకలిక స్వపనం అభిషేకం సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, రక్షాబంధనం, మృత్యు గ్రహణం అంకురార్పణ అలాగే శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, కుంభ ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట,నిత్య హోమం, సాయంత్రం 6 గంటల నుండి శేష వాహనంపై స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు, శనివారం స్వామివారికి ఎదురు కోళ్ల కార్యక్రమం, ఆదివారం ఉదయం చతుస్థానార్చన, మూలమూర్తి హోమం అనంతరం ఉదయం 10 గంటలకు ఉంగరంగా వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. అలాగే సాయంత్రం 6 గంటల నుండి హనుమంత వాహనం పైన స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు, అలాగే సోమవారం గరుడ వాహన సేవలో భక్తులకు దర్శనం, స్వామివారి బ్రహ్మోత్సవం వెంబటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు, అలాగే మంగళవారం ఉదయం మహా పూర్ణాహుతి తదుపరి అశ్వ వాహనం అనంతరం చక్రస్నానం, అలాగే సాయంత్రం ధ్వజావరోహణం రాత్రి స్వామివారికి కనుల పండగగా పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు, స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం చంద్రకాంత ఈశ్వరయ్య మరియు వారి కుటుంబ సభ్యులు ఈశ్వర్ జ్యువెలర్స్, అలాగే ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం రామనబోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ కుమారుడు మురళి సతీమణి సునీత కుటుంబ సభ్యులు అలాగే గరుడ వాహన సేవ గ్రామోత్సవ సాయంత్రం నాలుగు గంటలకు సమయంలో కోలాటం కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం వాయిలేటి సూర్యనారాయణ సతీమణి లక్ష్మీదేవి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు, కావున జరగబోవు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బద్వేల్ పట్టణ పరిసర ప్రాంత భక్తులందరికీ విరివిదిరిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని స్వామి వారు కృపకు పాత్రులు కాగలరని వారు పలువురికి ఆహ్వానం పలకడం జరిగింది, స్వామివారి బ్రహ్మోత్సవములో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ అరవ సుబ్బారెడ్డి కమిటీ సభ్యులు దేవి రెడ్డి స్వప్న మూర్తి రాజు సౌజన్య చిందుకూరి చంద్రశేఖర్, కనుమరుర్లపూటీ శ్రీదేవి, తుడిమెల్ల వెంకటరమణ, ఆర్.కృష్ణమ్మ, ఇరువురి రాజన్న,వంకెల శ్రీనివాసులు మరియు పలువురు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలను నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని ఈవో కృష్ణయ్య తెలిపారు.



శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం

**స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలి**



ఈనెల 18,వ తారీకు నుండి 23వ తారీకు వరకు వైభవంగా ప్రారంభం కానున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతంలోని భక్తులందరూ విరివిరిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి, అలాగే ఈనెల 21వ తారీఖున ఆదివారం జరగబోవు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తాదులందరు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

..ఏ,కృష్ణయ్య కార్యనిర్వహధికారి తెలిపారు.

**బద్వేల్ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు :**

జిల్లాకే తల మాణిక్యంగా బద్వేల్ పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బద్వేల్, కడప జిల్లా స్థాయిలో భక్తాదులందరూ స్వామివారి ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాల పాల్గొని జరగబోవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి, బ్ర హ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల ఏర్పా ట్లను ముందస్తుగా చేపట్టడం జరిగింది, కావున భక్తదులందరూ పాల్గొని జరగబోవు బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి

..ఆరవ వెంకటసుబ్బారెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్

**బద్వేల్ వైభవంగా ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు :**



బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ద్వాదశ వార్షిక బ్రహ్మో త్సవాలలో పట్టణంలోని భక్తాదులందరూ పాల్గొని జరగబోవు కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు, ప్రతి సంవత్సరం మాదిరే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది కావున భక్తాదులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి .

..యం, రమేష్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు బద్వేల్

# ట్రిపుల్ ఐటీకి చౌడేపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థిని



ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికయిన నందినిభాయి

**చౌడేపల్లి, జూన్, 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌడేపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థిణి వి.నందినిభాయి ట్రిపుల్ ఐటీకీ ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. తాజాగా జరిగిన పది పరీక్షల్లో నందినీభాయి 575మార్కులు సాధించి టాపర్‌గా నిలచింది. ఈమేరకు ఒంగోలు ట్రిపుల్ ఐటీకి బాలిక ఎంపికయ్యిందిన ఆయన వివరించారు. ప్రభుత్వబడిలో అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికయిన చౌడేపల్లి(గోసల కురపల్లి)నందినిభాయిని ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు.

# గంగమ్మ సేవలో కర్ణాటక ఎడిఐజి ఎమ్మెల్సీలు



**బోయకొండ(చౌడేపల్లి), జూన్ 14 ప్రభాతవార్త** శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను కర్ణాటక రాష్ట్రం అడిషనల్ డిఐజి చంద్రశేఖర్, అదే విధంగా ఎమ్మెల్సీ రామోజీగౌడలు దర్శించుకొన్నారు. ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అమ్మవారి దర్శభాగ్యం కల్పించి మండపంలో వేదాశీర్వాదం, గంగమ్మ మెమొంటో, పవిత్ర తీర్థ ప్రసాదాలందించి సత్కరించారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# వైష్ణవీదేవి ఆలయంలో అమావాస్య పూజలు



**చౌడేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త** మండలంలోని పుదిపట్లలో గల స్వయంభు వైష్ణవీదేవీ ఆలయంలో ఆదివారం అమావాస్య పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో ఉదయాన్నే అమ్మవారు, అభయాంజనేయస్వామి, నాగభైరవులకు విశేష అభిషేకాలు, అలంకరణ గావించారు. పుదిపట్లకు చెందిన రంజనమ్మ, మంజులాలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణ కర్త వినోద్‌కుమార్‌రెడ్డి భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

# పెద్దయల్లకుంట్లలో మంచినీటి సమస్య

**చౌడేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త** మండలంలోని పంచాయతీ కేంద్రమైన పెద్దయల్లకుంట్లలో మంచినీటి సమస్య నెలకొనింది. గ్రామంలో 107కుటుంబాలకు పంచాయతీ స్కీమ్ బోరుద్వారా నీరు సరఫరా జరుగుతోంది. బోరులో సమృద్ధిగా నీరున్నప్పటికీ విద్యుత్ ట్రాన్స్‌ఫర్ మరమ్మత్తుకు గురికావడంతో మంచినీటి సమస్య నెలకొనిందని గ్రామస్తులు అన్నారు. గ్రామంలోని సురేంద్రరెడ్డి అనే రైతు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి బోరుద్వారా నీరు అందిస్తున్నారనీ, వారు ఆపేయడంతో నీటి తీవ్రత అధికమైందని మహిళలు వాపోయారు. అధికారులు స్పందించి బోరు మోటారుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తి - సర్వమత సామరస్యం

## పీలేరు నుంచి మరో చారిత్రాత్మక అడుగు

## మాజీ సర్పంచ్ హబీబ్ భాష



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచి హబీబ్ బాషా

**పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:** పీలేరు పట్టణంలోని వివిధ చర్చిల ఫాదర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ,ఓటు మన హక్కు – దానిని కాపాడుకోవడం మన బాధ్యత" అని పిలుపునిచ్చారు. సర్ కార్యక్రమంపై ప్రత్యేకంగా కరపత్రాలు ముద్రించి, పీలేరు పట్టణమంతా పంపిణీ చేయించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. అలాగే, ఇంటింటికీ వచ్చే ఎన్నికల ప్రతినిధులకు సహకరించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను ధృవీకరించుకోవాలని సూచించారు. అదేవిధంగా, చర్చిల అభివృద్ధికి సంబంధించిన అంశాలను గ్రామ పంచాయతీ అజెండాలో చేర్చి, అధికారిక అనుమతులు మంజూరు చేసిన విషయాన్ని తెలియజేస్తూ సంబంధిత పత్రాల ప్రతులను చర్చి ఫాదర్స్‌కు అందజేశారు. దేశంలోనే తొలిసారిగా గ్రామ పంచాయతీ స్థాయిలో ఇలాంటి వినూత్న కార్యక్రమం చేపట్టడం పట్ల చర్చి ఫాదర్స్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, పీలేరు ప్రజల శ్రేయస్సు, శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ హబీబ్ భాష సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు చేస్తున్న కృషిని కొనియాడిన చర్చి ఫాదర్స్, ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# రక్తదానం ఒక సామాజిక భాద్యత

## ప్రదాన వైద్యాధికారులు వైద్యురాలు శ్రీగిరీష



వైద్యురాలు శ్రీ గిరీష

**పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:** అర్హతకలిగిన ప్రతి ఒక్కరు మానవత్వముతో రక్తదానం చేసి ఆపదలోవున్న ప్రాణాలు కాపాడాలని పి.హెచ్.సి తలుపుల ప్రదానవైద్యాధికారులు డా:శ్రీగిరీష, అభ్య ర్థించారు. ఆదివారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా డా:శ్రీగిరీష పి.హెచ్.సిలో ప్రజలకు సూచనలిస్తూ, శస్త్రచికిత్సలు, కాన్పు సమయంలోను, క్యాన్సర్ మరియు ప్రమాద సమయాల్లో స్వచ్ఛందంగా, ఉచితంగా రక్తదానం చేసిన, చేయబోయే లక్షలాది మంది నిస్వార్థ సేవలకు ఈ సందర్భంగా డా.శ్రీగిరీష కృతజ్ఞతలు తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని,కేవలం మనిషి నుంచే మనిషికి రక్తం దానం చేసి ప్రతి ఒక్కరు సానుభూతి, సంఘీభావాన్ని చాటుకోవాలని ఇది అత్యంత విలువైన మానవతాసేవగా అందరూ భావించాలని, 50 కేజిల బరువు 18 నుండి 55 సం.. వయస్సు కలిగి, ఎయిడ్స్, కామెర్లు, మలేరియా సుఖవ్యాధులు లేని వారు రక్తదానం చేయడానికి అర్హులని, 5 లీటర్ల రక్తం కలిగివున్న మనిషి, కేవలం 350 యం.యల్, రక్తదాన రూపములో 3 నెలల కోసారి రక్తదానం చేయవచ్చునని, కోల్పోయిన 350 యం.యల్, రక్తాన్ని 24 గం టల్లో మన శరీరం తిరిగి ఉత్పత్తి చేసుకుంటుందని, వాస్తవాలు తెలుసుకొని, రక్తదానం చేస్తే బలహీనమని,వ్యాధులొస్తాయని,నీరసమనే అపోహలను వీడి ,"రక్త దానాన్ని మహదానంగా" భావించి మరింత మంది యువత రక్తదానం చేయుటకు ముందుకు రావాలని డా:శ్రీగిరీష యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఒ కొండయ్య పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల వారి బ్యాక్ టు బేసిక్స్ కార్యక్రమంలో భాగంగా పీలేరు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు పీలేరు వారి ఆధ్వర్యంలో స్థానిక చౌడేశ్వరి నగర్ లోని హెరిటేజ్ ఫ్యాక్టరీ ఎదురుగా శ్రీ సాయి సర్వేష్ స్టోర్స్ నందు ఉచిత వైద్య సేవలు నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వర సురేంద్ర గారు మరియు డాక్టర్ శ్రీమతి నాగవేణి గారు పాల్గొని ఉచిత ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది అందులో భాగంగా సాధారణ వైద్య పరీక్షలు అంటే రక్తపోటు మరియు చక్కెర సాతాన్ని నిర్ధారించి తగిన సూచనలు పేషెంట్స్ కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయి భక్తులు కేసర్ల వెంకట చంగయ్య సాయి సర్వేష్ ఆనంద ఆచారి గారు షర్మిలమ్మ గారు మొదలగు భక్తులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో 50 మంది పేషెంట్స్ రావడం జరిగింది.

## మానవత నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**సుండుపల్లె, జూన్ 14, ప్రభాతవార్త :**
2026, 27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం మండల ప్రాథమిక పాఠశాల నందు ప్రస్తుత మండల కార్యదర్శి అమ్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, రాయచోటి రీసన్ చైర్మన్ శివ గంగి రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరి కుమార్, రాయచోటి ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ బాబు రెడ్డి, సుండుపల్లి మండల విద్యాశాఖ అధికారి 2 రవి నాయక్, ప్రస్తుత రాయచోటి మానవతా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, కడప టౌన్ మానవతా అధ్యక్షులు సాంబశివ రెడ్డి, పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ సుండుపల్లె మానవతా శాఖ చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందినది కావున కొత్త కార్యవర్గము కూడా ఇలాగే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా లక్ష్మయ్య నా యుడు, సహాయ కార్యదర్శిగా భీమ్లా నాయక్, EC ఎమర్జెన్సీ సురేష్ ఆచారి, EC ఎడ్యుకేషన్ శంకర్ నాయక్, EC మెడికల్ శివారెడ్డి, EC అవేర్నెస్ నా గయ్య ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో సుండుపల్లె మానవతా కన్వీనర్ కృష్ణంరాజు డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి రెడ్డప్ప నాయుడు శ్రీధర్ రెడ్డి మరియు మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ చెరువులపై రీసర్వే నిర్వహించాలి

**బద్వేలు , జూన్ 14, ప్రభాతవార్త**
నియోజకవర్గంలోని చెరువులన్నింటిని జిల్లా సర్వేయర్‌తో రీసర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని, నీటిపారుదల శాఖ మాజీ డీఈ వేణుగోపాల్ రెడ్డి హయాంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలు, అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం బద్వేల్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో గల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బద్వేల్ నియోజకవర్గంలో 40కి పైగా చెరువులు ఉండగా, వాటిలో దాదాపు 30 చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని తెలిపారు. చెరువుల కొలతలను ఉద్దేశపూర్వకంగా కుదించి కొంతమంది కబ్జాదారులకు లబ్ధి చేకూర్చే విధంగా అప్పటి నీటిపారుదల శాఖ డీఈ వేణుగోపాల్ రెడ్డి వ్యవహరించారనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయని అన్నారు. నాగుల చెరువు సుందరీకరణ పనుల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని, మార్గదర్శకాలను ఉల్లంఘించి లక్షలాది రూపాయలు అక్రమంగా ఖర్చు చేశారని ఆరోపించారు. అలాగే బద్వేల్ పెద్ద చెరువు ఆక్రమణదారులకు నామమాత్రపు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోకుండా వదిలేశారని విమర్శించారు. పోరుమామిళ్ల నుంచి అట్లూరు వరకు ఉన్న పలు చెరువులు ఆక్రమణలకు గురై వ్యవసాయ భూములుగా మారుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని చంద్రశేఖర్ ఆరోపించారు. చెరువుల పూడికతీత పనులకు సంబంధించి దొంగ బిల్లులు, పెండింగ్ బిల్లుల మంజూరులో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.




## బలిజ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికకు సన్నాహాలు

### 15 రోజుల్లోగా నూతన కమిటీ ఏర్పాటు
### సంఘ నాయకుల తీర్మానం

**పులివెందుల, జూన్ 14, ప్రభాతవార్త :**
పట్టణంలోని బలిజ సంఘం కార్యాలయంలో ఆదివారం సంఘ నాయకుల ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ ప్రస్తుత కార్యవర్గ కమిటీ పదవీకాలం ముగిసిన నేపథ్యంలో పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుత కమిటీ స్థానంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు 15 రోజుల్లోగా సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవాలని సమావేశంలో తీర్మానం చేశారు. అనంతరం బలిజ సంఘ అభివృద్ధి, సంఘ సభ్యుల సంక్షేమం, యువత అభ్యున్నతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ బలిజల శ్రేయస్సు కోసం కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో పలువురు బలిజ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## బద్వేలులో 'అవోపా' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

### మెరిట్ అవార్డులు, ఉచిత వైద్య శిబిరం, పించన్ల పంపిణీ






**బద్వేల్ అర్బన్, జూన్ 14 (ప్రభాతవార్త):**
స్థానిక ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో ఆదివారం బద్వేలు నగరంలో పలు సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ అవార్డుల ప్రధానం, ఉచిత హోమియోపతి వైద్య శిబిరం, మందుల పంపిణీతో పాటు ఆర్యవైశ్య వితంతువులు, వికలాంగులు,వృద్ధులకు పింఛన్లను అందజేశారు. అనంతరం విచ్చేసిన వారందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులను 'అవోపా' కమిటీ ఘనంగా సత్కరించింది. పదవ తరగతి: ఉత్తమ మార్కులు సాధించిన 16 మంది విద్యార్థులకు, ఇంటర్మీడియట్: ప్రతిభ చాటిన 06 మంది విద్యార్థులకు అవోపా కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డయ్య సెక్రటరీ సివి నాగేశ్వర రావు మరియు పలువురు కమిటీ సభ్యులు శాలువాలు కప్పి వారికి అభినందనలు తెలిపారు, దాతల సహాయంతో ఏర్పాటు చేసిన మెరిట్ అవార్డులను వారు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు నూకల రెడ్డయ్య, సెక్రటరీ సి.వి. నాగేశ్వరరావు, ట్రెజరర్ తులసి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు అయ్యపు రమణయ్య, మాలేపాటి వెంకటేశ్వరరావు, సలహాదారులు పైడిమర్రి సుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రీరాములు, వెంకటరత్నం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా విభాగం నుండి మహిళా మండలి అధ్యక్షురాలు సుధారాణి, సెక్రటరీ, ట్రెజరర్, సలహాదారులు ధనలక్ష్మి, రాష్ట్ర మహిళా మండలి వైస్ చైర్మన్ కొండపల్లి దేవి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత పాల్గొన్నారు.

### బి.సి బాలుర వసతి గృహంలో
## ఉచిత అడ్మిషన్లు

**మైదుకూరు, జూన్ 14, ప్రభాతవార్త:**
వనిపెంట ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహము నందు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వం వారు అందిస్తున్న ఉచిత వసతి, భోజనం, విద్య అవకాశం కొరకు అడ్మిషన్ జరుగుతున్నాయని అర్హులైన పేద వెనుక బడిన తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం తీసుకోవలసిందిగా వసతి గృహ సంక్షేమ అధికారి యం.వి. శ్రీనివాసులు కోరడమైనది. వివరాలకు 9963150173 సంప్రదించవలసిన కోరడమైనది.

## ఓం శాంతి కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ , జూన్ 14, ప్రభాతవార్త**
బ్రహ్మకుమారీస్ సంస్థ తొలి అధ్యక్షురాలు జగదంబ సరస్వతీ మమ్మా 61వ పుణ్యస్మృతి దినాన్ని పురస్కరించుకుని ఆర్‌టీపీపీ ఓం శాంతి భవన్‌లో ప్రత్యేక ధ్యాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే సౌజన్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఈ దినాన్ని నారీ శక్తీకరణ దినంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీకే శాంత మాట్లాడుతూ "స్వయం పరివర్తనతోనే విశ్వ పరివర్తన" అనే సిద్ధాంతంతో మమ్మా మహిళా శక్తీకరణకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు జగదాంబ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి సామూహిక రాజయోగ ధ్యానం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**దువ్వూరు, జూన్ 14, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చింతకుంట గ్రామం వద్ద కడపకర్నూల్ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కడపకు చెందిన నంద్యాల భార్గవ్(19) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..కడపలోని మోలాళీకి చెందిన ఉస్మాన్ గని క్యాటరింగ్‌లో కడపకు చెందిన దుర్గాప్రసాద్, నంద్యాల భార్గవ్‌లు పనిచేయుచున్నారు. వీరు ఆదివారం కర్నూలు జిల్లా చాగలమర్రిలో క్యాటరింగ్‌కు సంబంధించిన సామాన్లు ఉన్నందున వాటిని తీసుకుని వచ్చేందుకు కడప నుండి చాగలమర్రికి బయలుదేరారు. మార్గం మధ్యలో చింతకుంట వద్ద ఎడమవైపున నిలబడి ఉన్న బొలెరో ఫాంబర్ ను ఆటో ఢీకొంది. దీంతో ఆటోలో వెనుక సీటులో కూర్చుని ఉన్న నంద్యాల భార్గవ్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మరణించాడు. దుర్గాప్రసాద్ కు గాయాలు అయ్యాయి. భార్గవ్ తండ్రి శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధనుంజయుడు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ భూషణం, సిబ్బంది పరిశీలించారు.

### నేడు కలెక్టరేట్‌లో
## ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**
అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టరేట్‌లో జూన్ 15న సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక ఉదయం 10గంటల నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు వారియొక్క అర్జీలను జిల్లా కలెక్టర్‌కు వచ్చే అవసరం లేకుండా వైబ్‌సైట్‌నందు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. సమాచారం కోసం 1100 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్‌లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు.

## 'డబుల్ చిన్'కు చెక్ పెట్టేద్దాం !



**అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖాకృతిని దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే! గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం వల్ల అదనపు లేయర్‌లా కనిపిస్తుంటుంది.** ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతుంటారు కొందరమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తూ డబుల్ చిన్‌ను సులభంగా తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం రండి. ఎందుకిలా?... డబుల్‌చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణాలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఆకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులువడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట!

**ఇంటి చిట్కాలతో ఉపశమనం!..** బాగా నమలండి..!: డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖాకృతిని సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో..** రెండు గుడ్లలోని తెల్లసొన, ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా కలుపుకోవచ్చు.

**గ్రీన్ టీ.....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా ...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండే కొవ్వుతో పాటు దానివల్ల, గడ్డం కింద పేరుకున్న అనవసర కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో...** 1. ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్‌నూ తగ్గించరకోవచ్చు. 2. మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పడం, పైకి-కిందకు కదిలించడం.. వంటి చిన్న చిన్న వ్యాయామాలు చేసినా ఫలితం ఉంటుంది. 3. అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.



## కళ్ల ఉపశమనం కోసం..



కళ్లు తగినంత కన్నీటిని ఉత్పత్తి చేయనప్పుడూ, లూబ్రికేషన్ అందనప్పుడూ డ్రై ఐ సిండ్రోమ్‌కు దారితీస్తుంది. దీనివల్ల ఒక్కోసారి కళ్లలో మంట, దురద, ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం జరుగు తుంది. వీటి నుంచి ఉపశమనం పొందడానికి ఈ కింది చిట్కాలను పాటిస్తే సరి.

**శుభ్రం చేయడం..** కాటన్ వస్త్రాన్ని గోరువెచ్చని నీళ్లలో ముంచి నీటిని పిండాలి. కళ్లపై ఐదు నిమిషాలు ఉంచి, వృత్తాకారంలో కనురెప్పలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కంటిలో ఉండే దుమ్మూధూళీ బయటకు వచ్చేస్తాయి. ఇలా రోజులో కనీసం మూడు సార్లు చేయాలి. కొబ్బరినూనె.. కళ్లు తేమను కోల్పోకుండా ఇది కాపాడుతుంది. అంతేకాదు ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పొడిబారడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కొబ్బరి నూనెలో దూదిని ముంచి మూసి ఉనన కనురెప్పలపై 15 నిమిషాలు ఉంచాలి. ఇలా ఉపశమనపం కలిగేంత వరకూ రోజులో ఎన్నిసార్లైనా చేయవచ్చు.

**కలబంద గుజ్జు :** ఇందులో ఉండే ఆల్కలీన్ గుణాలు కళ్లను తేమపూరితం చేస్తాయి. దీనిలోని మాయిశ్చరైజింగ్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఎరుపు తద్వారా వచ్చే వాపును తగ్గిస్తాయి. ఇందుకుగానూ కలబంద గుజ్జు తీసుకుని కంటి చుట్టూ సున్నితంగా మర్దన చేయాలి. పది నిమిషాల తరవాత గోరువెచ్చని నీటిలో శుభ్రం చేస్తే సరి. రోజుకి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**రోజ్‌వాటర్ :** ఒత్తిడి వల్ల అలసి పోయిన కంటికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. విటమిన్-ఎ లోపం వల్ల కళ్లు పొడిబారుతుంటాయి. రోజ్‌వాటర్ లో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. గులాబీ నీళ్లలో దూది ఉండల్ని నాననివ్వాలి. వాటిని కళ్లపై పదినిమిషాలు ఉంచాలి. తరవాత చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. రోజులో కనీసం మూడు సార్లు చేస్తే సమస్య తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకుంటే మంచిది. చేపలు, అవిసెలు,వాల్‌నట్స్‌తోపాటు ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలుండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటిలో తేమ పెరుగుతుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి.

## కిచెన్ కింగ్ మసాల



**ఫలానా మసాలాపొడి వల్ల కూరసూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి .** ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మరింత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయాలంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా,3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళ చొప్పున దాల్చినచెక్క,శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరప కాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేచాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీనినన తడ లేని గాలి చొరబడని డ్బాలో భద్ర చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది.

## పితృత్వ సెలవులు

**ప్రసూతి అంటే అది స్త్రీల బాధ, పిల్లల సంరక్షణ తల్లి బాధ్యత అనుకునే రోజులు కావివి. మారిన పరిస్థితుల దృష్ట్యా డెలివరీ సమయానికి లేబర్ వార్డులో** ఉండటమే కాదు.. పసివాళ్ల సంరక్షణా తమదే అంటున్నారు నేటితరం నాన్నలు. అందుకే వారికీ ప్రసూతి సెలవుల్ని ఇవ్వడానికి ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు ముందుకు వచ్చాయి. మనదేశంలో సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్-1972 40(సి) ప్రకారం బిడ్డ జన్మించిన లేదా దత్తత తీసుకున్న ఆరు నెలలలోపు 15 రోజుల పితృత్వ సెలవులు నియోగించుకునేందుకు పురుషులు అర్హులు. సిక్కింలో మాత్రం ఒక నెల ఈ వెటర్నిటీ లీవ్స్‌ని మంజూరు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ 6 వారాలు. టిసిఎస్ 15 రోజులు, విప్రో 8 వారాలు, జొమాటో 26 వారాలు, ఇన్ఫోసిస్ 5 రోజులూ ప్రసూతి సెలవుల్నిఇస్తున్నాయి. **2. ఇతర దేశాలల్లో ఎలా..**

- . పెయిడ్ పేరెంట్ లీవ్‌ని ప్రపంచానికి పరిచయం చేసిన దేశం స్వీడన్. 1974 నుంచే ఈ చట్టం అమలులో ఉంది.కానీ 1995 నుంచి మాత్రమే తండ్రులు మూడు నెలలు సెలవు తీసుకోవడం తప్పనిసరి అయ్యింది. వీటినే 'డాడీ మంత్స్'గా పిలుస్తారు.

## అక్రమ రవాణాకు వ్యతిరేకంగా..




**ఏడేళ్ల పాప ఆరుబయట ఆడుకుంటూ కనిపించకుండా పోయిందని ఒకరు. స్కూలుకెళ్లిన బాబు ఇంటికి రాలేదని తల్లడిల్లిపోతోన్న తల్లి మరొకరు తమ బిడ్డల జాడ తెలుసుకోమంటూ పల్లవిని ప్రాధేయపడుతుంటారు. వాహనంలో తరలిస్తోన్న పిల్లల్ని చూశామని కొందరు.. చిత్రహింసలకు గురవుతోన్న చిన్నారుల ఆచూకీ చెప్పేవారు ఇంకొందరు. ఆ వివరాలు ఆవిడకే ఎందుకు చెబుతారు?**
ఇంతకీ ఎవరీమె. ఆమె వారినెలా కాపాడుతుంది?
పల్లవి ఘోష్ హ్యూమన్ ట్రాఫికింగ్ కార్యకర్త. తప్పిపోయిన పిల్లల ఆచూకీ తెలుసుకోవడం, ప్రభుత్వాధికారుల సాయంతో అక్రమ రవాణాదారుల ఆటకట్టించడం, బయటపడినవారికి కౌన్సెలింగ్ ఇవ్వడం ఆమె దినచర్య. బెంగాల్‌కి చెందిన పల్లవి కుటుంబం అసోంలోని లుమ్‌డింగ్‌లో స్థిరపడింది.అప్పటికి ఆమెకు పదమూడేళ్లు ఉంటాయేమో! సెలవుల్లో మేనమామ ఇంటికెళ్లింది. అప్పుడు చూసిందో సంఘటన. కిడ్నాప్ అయిన కూతురిని వెతుక్కుంటూ ఇల్లిల్లూ వెతుకుతోన్న ఓ తండ్రి వేదన అది. ఆ చిన్న వయసులోనే అది చూసి కదిలిపోయిన పల్లవి. తనవంతుగా ఆ అమ్మాయి జాడ తెలుసుకునే ప్రయత్నం చేసింది.



తను దొరకలేదు కానీ, ఆ ఘటన మాత్రం పల్లవి మనసుపై చెరగని ముద్ర వేసింది. తన కెరియర్ మార్గాన్నే మార్చేసింది. ఉన్నత చదువులకోసం పల్లవి ఢిల్లీ చేరింది. ఇక్కడ డిగ్రీ చేశాక, చెన్నైలో 'జెండర్ ఇష్యూస్' మీద పిజి చేసింది. ఆపై హ్యూమన్ ట్రాఫికింగ్ నిరోధానికి పనిచేసే 'శక్తివాహిని' అనే ఎన్జీవోలో వాలంటీరుగా చేరింది. తరవాత మరికొన్ని సేవా సంస్థల్లోనూ పనిచేసింది. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయిలో దారుణ పరిస్థితులెన్నో ఆమెకు కనిపించాయి. ముఖ్యంగా పశ్చిమ్‌బంగ, ఈశాన్య రాష్ట్రాల నుంచి మహిళల్ని ఢిల్లీలో పని మనుషులుగా అమ్మేస్తున్నారని తెలిసి ఆశ్చర్యపోయింది. తరవాత అలాంటి వారినెందరినో గుర్తించి విడిపించింది. ఇక రాజస్థాన్, హరియాణాలది మరో రకమైన పరిస్థితి. బెంగాల్, అసోం, నాగాలాండ్ వంటి రాష్ట్రాల నుంచి మహిళలను ఎత్తుకొచ్చి వయసుతో సంబంధం లేకుండా అక్కడి వాళ్లకిచ్చి పెళ్లిళ్లు చేస్తున్నారు. గ్రామాల్లో ఈ విషయం అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపరు. అడ్డుకోరు. ఇక్కడి నుంచి వీరిని బయటకు తీసుకు రావడానికి ఎంతో సాహసం చేయాలి అనే పల్లవి శక్తివాహినిలో ఏడేళ్లు పనిచేశాక 2020లో సొంతంగా 'ఇంపాక్ట్ అండ్ డైలాగ్' అనే ఎన్జీవో స్థాపించి అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టింది.

**దాడులెన్నో ఎదుర్కొని...** బందీలుగా మారిన ఆడపిల్లలను ఇళ్లు, వ్యభిచార గృహాల నుంచి విడిపించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది పల్లవి. కొన్నిసార్లు ఈ ముఠాలు భౌతికదాడులకూ దిగాయి. ఎన్నో సార్లు చావునుంచీ తప్పించుకుంది. ఓ వ్యక్తి కోర్టు హాలులోనే కత్తి చూపించి బెదిరించాడు. 'నిజానికి చాలామంది ట్రాఫికింగ్‌ని అడ్డుకోవడం, దాన్ని ఛేధించడడం సాహసోపేతమైనదని నమ్ముతారు. కానీ, దానికంటే బాధితులను గుర్తించే ప్రయాణమే కష్టతరమైంది అనే పల్లవి.. ఇందుకోసం సమస్య తీవ్రంగా ఉన్న ఈశాన్య రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లోనూ అవగాహనా సదస్సులు నిర్వహిస్తోంది. ఊరూరా తిరిగి వివిధ వర్గాల మహిళలు, స్కూలు విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా గురించి చెబుతోంది. అలాంటి పరిస్థితులను గుర్తించి స్పందించేలా.. రిక్షావాళ్లను, క్యాబ్ డ్రైవర్లను, ఆటోవాళ్లను చైతన్యపరుస్తోంది. ఎందుకంటే ఆడవాళ్లను ఎత్తుకుపోవాలంటే వీరి ద్వారానే పోవాలి. వీరు ఆపగలిగితే సగం కేసులు ఆగిపోతాయి అని చెబుతోంది.

**కొత్త జీవితాన్నిస్తోంది...** ఆడపిల్లల అక్రమ రవాణాను నిరోధించడం ఒకెత్తయితే వాళ్లని కాపాడి తీసుకొచ్చాక వారికి కొత్త జీవితాలు ఇవ్వడం మరొకెత్తు. సామాజిక దురాచారాలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు, నిరక్షరాస్యత వంటి ఎన్నో సమస్యలు ఈ మానవ అక్రమ రవాణాకు దారితీస్తున్నాయి. ఇక, బాధితుల గురించి తెలిసినప్పుడు.. ఐపిసి(ట్రాఫికింగ్) సెక్షన్ 370 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు బుక్ చేయమని పోలీసు అధికారులను ఒప్పించడం, మిస్సింగ్ కేసుల డేటాను సంపాదించడమూ అంత తేలికేం కాదంటారామె. 'అక్రమ రవాణా నుంచి బయటపడ్డాక కూడా బాధిత మహిళలు సమాజం నుంచి ఎన్నో అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో కొందరు కుంగుబాటుకి గురై ప్రాణాలూ తీసుకుంటుంటారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఆత్మస్థైర్యాన్ని నింపాలి. నేతపని, ఊలు అల్లడం, కుట్టు పని, కంప్యూటర్ స్కిల్స్, ఇంగ్లిష్ కోర్సులు నేర్పించి.. వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తాం. స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి సొంతంగా వ్యాపారాలు చేసుకునేందుకు అవసరమైన చేయూతనందిస్తాం. వాళ్ల పిల్లల్ని పాఠశాలలకు పంపిస్తున్నాం. ఇలా ఇప్పటివరకూ పదివేలమందికిపైగా అక్రమరవాణా బాదితులకు అండగా నిలిచాం. ప్రజల్లోనూ మార్పు వస్తే మరింతమందికి సాంత్వన కలిగించొచ్చు అంటోంది పల్లవి.

### ఐఐఐటీ ఆర్‌కే వ్యాలీలో
## సీట్లు సాధించిన బద్వేలు బాలికలు




**బద్వేలు అర్బన్, జూన్ 14, ప్రభాతవార్త**

బద్వేలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోటవీధికి చెందిన ముగ్గురు విద్యార్థినులు ప్రతిష్ఠాత్మక ఐఐఐటీ ఆర్‌కే వ్యాలీ ప్రవేశాల్లో సీట్లు సాధించి పాఠశాలకు, ప్రాంతానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన జీ. దీక్ష, ఎస్. కీర్తి, వై. ఇందు ఐఐఐటీ ఆర్‌కే వ్యాలీ ఇడుపులపాయ, ఒంగోలు కేంద్రాల్లో ప్రవేశాలు పొందారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల్లో అవకాశాలు దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించేలా కృషి కొనసాగిస్తామని పాఠశాల వర్గాలు వెల్లడించాయి. ఈ విజయంతో బద్వేలు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం




రక్తదానం చేసిన సిబ్బందికి సర్టిఫికెట్ ప్రధానం చేస్తున్న డాక్టర్

**పీలేరు జూన్ 14 ప్రభాతవార్త:**

ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని కలికిరి యందు గల BSF బెటాలియన్ యందు రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుమార్లు రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి అప్రిషియన్ సర్టిఫికెట్ అందజేయడం తో పాటుగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్ర శేఖర్ మరియూ డాక్టర్ నాగవేణి మరియూ టెక్నీషియన్. మునాఫ్ మరియు bsf సిబ్బంది మరియూ చిత్తూరు బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా. డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రక్తదానం చేయండి. ప్రాణాలను కాపాడండి అని తెలియ చేశారు.

## తాను చనిపోతూ కొందరి జీవితాలలో వెలుగులు



**బ్రహ్మంగారి మఠం జూన్ 14 ప్రభాతవార్త**

మండలంలోని మద్దిరెడ్డి పల్లె కు చెందిన బోగిరెడ్డి సిద్దారెడ్డి అనే వ్యక్తి కమలాపురం వద్ద 10 వ తేదీన బుధవారం గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతు శుక్రవారం తుది శ్వాస విడిచారు. తను చనిపోతూ మరి కొందరి జీవితాలలో వెలుగులు నింపాలని కళ్ళు, గుండె, కిడ్నీలు వంటి తన శరీరం లో ఉపయోగపడే అవయవాలు దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం తమ స్వగ్రామం మద్దిరెడ్డిపల్లి లో శిద్దారెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నివాళి అర్పించారు.

# ఆరోగ్య సమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకం

**వేంపల్లె జూన్ 14 ప్రభాతవార్త**

ఆరోగ్య సమాజ స్థాపనలో వైద్యుల పాత్ర కీలకమని వేంపల్లి జెడ్పిటిసి మాజీ సభ్యుడు, పట్టణ ప్రముఖ వైద్యుడు ఎస్ ఎఫ్ బాషా అన్నారు. కడప చైత్ర న్యూరో ఈఎన్టీ కేర్, భాషా ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వేంపల్లి గండి రోడ్డులోని ఎస్ఎఫ్ భాషా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కడపకు చెందిన ప్రముఖ వైద్యుడు ప్రియతమ్ భార్గవ్ పాల్గొని 100 మంది రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు మెదడు, వెన్నెముక, నరముల సమస్య ఉన్న వారందరినీ పరీక్షించి సూచనలు,సలహాలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాషా మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాల వారి కోసం తరచూ తమ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందిస్తున్నామన్నారు. పదిమందికి సాయపడాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వైద్యుల ఆరోగ్య సూచనలు పాటిస్తే ఆ కుటుంబాలకు తద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భారత్ మెడికల్స్ నిర్వాహకుడు, వేంపల్లి వైస్ ఎంపీపీ బాబా షరీఫ్ భాషా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



రోగులను పరీక్షి స్తున్న వైద్యులు ప్రియతమ్ భార్గవ్, భాష

## అగస్త్యేశ్వరాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం - 40 ఏళ్ల తర్వాత నిర్వహణ

**ప్రొద్దుటూరు అర్బన్ , జూన్ 14, ప్రభాతవార్త :**

పట్టణ నడిబొడ్డున వెలసిన అగస్త్యేశ్వరాలయంలో నేటి నుంచి మహా కుంభాభిషేక మహోత్సవం ఆలయ ఈఓ కె.వి. రమణ, పాలకమండలి చైర్మన్ వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమవు తున్నట్లు అర్చకులు తెలిపారు. ఆదివారం స్థానిక ఆలయంలో అర్చకులు సతీష్ శర్మ, ఉదయ భాస్కర్, పాలకమండలి సభ్యులు దేవర శెట్టి నాగ విక్రాంత్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. నేటి కార్యక్రమాలు వేద మంత్రోచ్చా రణలు, మంగళ వాయిద్యాలతో ప్రారంభమవుతాయని తెలిపారు. దైవానుజ్ఞ, బ్రాహ్మణానుజ్ఞ, యాగశాల అలంకరణ, నవకలశ స్థాపన, ఆలయ ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వేదస్వస్తి, గోపూజ, మహాగణాధిపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్యా రాధన, మార్జనలు, రుత్విక్ వరణ, దీక్షారాధన, అఖండ స్థాపన, త్రిశూల పూజ, షోడశ కలశ స్థాపన, నీరాజనం, తీర్థప్రసాద వితరణ, అదే రోజు సాయంత్రం మృత్సం గ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, యాగశాల కుంభాలంకరణ, ప్రధాన కలశ స్థాపన, రుద్రహోమం, మూలమంత్ర హోమాలు, బుధవారం గవ్యాంతర పూజలు, మార్జనలు, వాస్తు పూజ, వాస్తు బలి, పర్యగ్నికరణలు, పంచవింశతి కలశ స్నపనలు, శ్రీచక్రార్చన, గణపతి, మూల మంత్ర జపం, తర్పణం, హోమాలు, రుద్రహోమం, నీరాజనం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం యాగశాలార్చనలు, నవగ్రహ హోమాలు, వేదస్వస్తి కార్యక్రమాలు, గురువారం ఉదయం గవ్యాంతర పూజలు, మార్జనలు, సుబ్రహ్మణ్య మూలమంత్ర జపం, తర్పణం, హోమాలు, రుద్రహోమం, పంచవింశతి కలశ స్నపనం, సాయంత్రం యాగశాలార్చనలు, సుదర్శన హోమం, శుక్రవారం శ్రీ విద్యా పారాయణం, శ్రీ చండీ పారాయణం, మూలమంత్ర జపం, తర్పణం, హోమాలు, అష్టోత్తర కలశ స్నపనలు, కళా హోమం, మూర్తి హోమం, శాంతి హోమం, దిశా హోమం, తత్వానుసంధాన హోమాలు, వేదస్వస్తి, నీరాజనం, తీర్థప్రసాద వితరణ జరుగుతాయని వివరించారు. 20వ తేదీ శనివారం ఉదయం గవ్యాంతర పూజలు అనంతరం 7:53 గంటలకు కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం మూలవిరాట్టులకు పూజలు, స్వామివారి అనుగ్రహ భాషణం, ఉదయం 10 గంటలకు శాంతి కళ్యాణం, 12:30కి అన్నప్రసాద వితరణ జరుగుతుందని, సాయంత్రం 5:30 గంటల నుంచి స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా ఈ మహోత్సవం జరగలేదని అధికారులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు శంకర్ కుమార్, దేవర శెట్టి నాగ విక్రాంత్, అవ్వారు చిన్న వెంకట రమణ, బాబు, వుట్టి లక్ష్మీనారాయణ, నాగరాజు, ఎక్స్ ఆఫిషియో సభ్యులు మహేశ్వర శర్మ, అర్చకులు సతీష్ శర్మ, ఉదయ భాస్కర్, స్వరూప్, వేద పాఠశాల గురువు వెంకటేశ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలతో పాలకమండలి సభ్యులు, అర్చకులు

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**ప్రొద్దుటూరు అర్బన్ , జూన్ 14, ప్రభాతవార్త:**

శ్రీ విశ్వకర్మ సమైక్య విశ్వబ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విరాట్‌నగర్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని పదో తరగతిలో 600 మార్కులకు 500కు పైగా మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు నగదు బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీ.. బహిరంగసభ

**జమ్మలమడుగు, జూన్ 14, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియోజకవర్గం ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు ఈ నెల 16వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు కూటమి ప్రభుత్వం 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నారాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి భారీ ర్యాలీ జరిపి జమ్మలమడుగు పాత బస్టాండు గాంధీ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా తెదేపా అధ్యక్షులు, జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామరెడ్డిలు పాల్గొంటారు. ఎన్‌డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెదేపా నాయకులు తెలిపారు.

### విద్యార్థులు చేగువేరా
## విప్లవ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**జమ్మలమడుగు, జూన్ 14, ప్రభాతవార్త:**



ఉద్యమాల వేగుచుక్క చేగువేరా నేటి సమాజంలో జరుగుతున్న అక్రమాలపై విద్యార్థి దశ నుంచే ఉద్యమాల, పోరాటానికి సన్నద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాక కార్యదర్శి సి.హరిబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1988 జూన్ 14న జన్మించిన చేగువేరా వైద్యుడిగా చేస్తూ విప్లవం వైపు అడుగులు వేస్తూ 1955లో ఫీడల్ కాస్ట్రోతో కలిసి విప్లవం వైపు అడుగులు వేశారు. విప్లవ యుద్ధం వ్యూహాలపై ఆయన అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే యువత అంతా కూడా విద్యార్థుల దశ నుంచే ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను విప్లవ ఉద్యమాల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించి పోరాటాలను ఉధృతం చేసి ఉద్యమాల రూపంలో విజయాల బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు ప్రసాదు, కేదారనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు దూద్‌పీర్ దస్తగిరి, మధు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి నందు ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం

**సుండుపల్లె, జూన్ 14,ప్రభాతవార్త :**

15 వ తేదీ సోమవారం రోజు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నందు ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కావున ప్రతి బూతు బిఎల్వోలతో కలిసి తెలుగుదేశం బిఎల్ఏలు పాల్గొని ఎలాంటి అవకతవకలు లేకుండా ఓటర్ వెరిఫికేషన్ చేయగలరని మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి.రమేష్ నాయుడు తెలియజేసాడు కనుక ప్రతి ఒక్కరు దగ్గరుండు వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు అలాగే వీరి వెంట బూత్ కన్వీనర్లు దగ్గరుండి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని తెలియజేశారు.

### ఘనజీవామృతం ఘనమైన ఎరువు
# పుడమి తల్లికి ఆరోగ్యం..



**సుండుపల్లె, జూన్ 14,ప్రభాతవార్త :**

మండలములోని వివో 7 లో ఆదివారం కొంతమంది రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానములో మొక్కలకు మరియు పంటలకు పోషకాలు వృద్ధి కొరకు మొక్కలు ఎదుగుదల కొరకు రసాయనిక పురుగుమందులకు బదులుగా యూరియా పాస్ఫోర్ట్ డిఏపీలకు బదులుగా సామూహిక ఘనజీవ అమృతాన్ని దాదాపుగా 500 కేజీలు తయారు చేయించడం జరిగినది ఈ ఎరువు వలన నిద్రావస్థలో ఉన్నటువంటి వానపాములు ఉత్పన్నం చెంది మొక్కలకు కావలసిన పోషకాలను అందేటట్లు చేస్తాయని అదే విధముగా దేశవాళీ ఆవుపేడతో ఆవు మూత్రంతో రెండు కేజీల శనగపిండి రెండు కేజీల నల్ల బెల్లంతో ఈ ఘనజీవామృతాన్ని తయారు చేయవచ్చునని ఎఫ్ఎమ్టిఎం రామ్మోహన్ అక్కడికి వచ్చినటువంటి రైతులకు సవివరంగా తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా సహజ సిద్ధమైన సీతాఫలమాకు వాయిలాకు వేపాకు కానుగాకు మొదలైన రకాలతో మన చుట్టూ ప్రక్కల దొరికేటువంటి ఆకుల కషాయాలతో ఈ వ్యవసాయాన్ని కొనసాగించవచ్చని ఈ విధానం వలన రైతులకు ఖర్చులు తగ్గి సహజ సిద్ధమైన ఎరువులు తయారవుతాయని వీటిని దాదాపుగా ఆరు నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చునని ప్రధాన పంటకు వెళ్లే ముందర రైతులు దుక్కిలో వేసుకోవచ్చునని డిఎంఎంటి. వీర నాగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టి ఆంజనేయులు నాయుడు, శివ జ్యోతి, బిఆర్‌సి నిర్వాహకులు మరియు ఎఫ్ఎంటిఎస్ వెంకటయ్య, ఐసిఆర్‌పి ఎల్ బి ఆంజనేయులు, రామ చంద్ర, ఎం లక్ష్మి, గురులక్ష్మి, రెడ్డి పార్వతి, మెహరాజ్, జి కొండమ్మ రైతులు పాల్గొన్నారు.

### 15 నుంచి
## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

వచ్చే జులై 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారి పేర్ల నమోదుకు అవకాశం



**వేంపల్లె జూన్ 14 ప్రభాతవార్త**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వేంపల్లె మండలంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ 2026 కార్యక్రమం జూన్ 15 నుంచి జులై 14 వరకు జరుగుతుందని సహాయ ఎన్నికల నమోదు అధికారి, తహసీల్దారు జె. శివశంకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం, అనర్హులు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మార్చుకున్న వారు, నకిలీ నమోదులను తొలగించడం ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని చెప్పారు. 01.07.2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్తగా ఓటర్లుగా చేర్చుకుంటారు.ఓటర్లు తమకు అందజేసిన లెక్కింపు పత్రాన్ని పూర్తిగా నింపి తగిన ధ్రువపత్రాలతో కొలువు స్థాయి అధికారికి అందజేయాలని కోరారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకుని అవసరమైన పత్రాలను ఇవ్వాలన్నారు.కొలువు స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించి సరైన, నిష్పక్షపాత ఓటర్ల జాబితాల తయారీలో భాగస్వాములు కావాలని తహసీల్దారు శివశంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### ఓటర్ల జాబితా
## ప్రత్యేక సమగ్ర సవరణ 2026

**పులివెందుల, జూన్ 14 , ప్రభాత వార్త :**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)2026 కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఓటు నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 15, 2026 నుంచి జూలై 14, 2026 వరకు కొనసాగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హులు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, చిరునామా మారిన వారు, నకిలీ నమోదులను గుర్తించి తొలగించడం ఈ సవరణ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. జూలై 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఓటర్లకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను (ఈ ఎఫ్) పూర్తిగా నింపి అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత బూత్ లెవల్ అధికారి (బిఎల్వో)లకు సమర్పించాలని కోరారు. అలాగే ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించి, అవసరమైతే సవరణలకు సంబంధిత పత్రాలను అందజేయాలని సూచించారు. బిఎల్వోలు ఇంటింటి సందర్శనకు వచ్చినప్పుడు ప్రజలు సహకరించి, ఖచ్చితమైన మరియు పారదర్శకమైన ఓటరు జాబితాల తయారీలో భాగస్వాములు కావాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.

# చెరువుల అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, జూన్ 14 ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమం కోసం చెరువులను అభివృద్ధి చేయడమే ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం మదనపల్లె రూరల్ మండలంలోని వేంపల్లి వద్ద వెంకటమ్మ, కదిరమ్మచెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మదనపల్లె పర్యటనలో భాగంగా ఈ చెరువులను అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. జలహారతిలో భాగంగా చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి చెరువును అనుసంధానం చేసి కాలువలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వర్షపునీరు వృధాకాకుండా చెరువులను నింపడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో మదనపల్లెలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. తొలుత ఎమ్మెల్యే నివాసం వద్ద ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీల రూపంలో విన్నవించారు. చెరువుల పరిశీలనలో ఎమ్మెల్యే వెంటన ఏఈ రాయల్‌బాబు రాజేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగరాజు నాయక్, ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్, మాజీ సర్పంచ్ రెడ్డప్ప, ప్రభాకర్, శంకర్ నాయుడు, డైరెక్టర్ శ్యామలమ్మ,జేసిబి వేణు తదితరులు పాల్గొన్నారు.



చెరువులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఉచిత తాగునీరు పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**రాయచోటి జోన్ 14 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉచిత తాగునీరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు గండికోట సుధాకర్ మాట్లాడుతూ:మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి మండల పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, గ్రామాలు, కాలనీల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రాంతాల్లో వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తాగునీటి సమస్యలను తెలియజేయడానికి ప్రజలు 94402 26555 నంబర్‌ను సంప్రదించాలని గండికోట సుధాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.




# సోలార్ సర్వీసులను తనిఖీ

**కలికిరి, జూన్ 14, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లి గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ సర్వీసులను కలికిరి ట్రాన్స్‌కో ఏడీఈ ఎం.శివయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఏర్పాటు చేసిన సోలార్ సర్వీసుల పనితీరుపై ఏడీఈ శివయ్య ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సోలార్ సర్వీసులను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్తును ఆదా చేయాలని మహోన్నత ఆశయంతో ప్రభుత్వం సోలార్ సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోలార్ సర్వీసుల వల్ల విద్యుత్తు ఆదా అవుతుందని అదే విధంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మెరుగైన విద్యుత్తు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్, మర్రికుంటపల్లె పంచాయతీ ట్రాన్స్‌కో లైన్‌మెన్ నరసింహులు, సిబ్బంది, పంచాయతీ మాజీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ తదితరులు పాల్గొన్నారు.



సోలార్ సర్వీసులు తనిఖీ చేస్తున్న ట్రాన్స్‌కో ఏడీఈ

వార్త
అన్నమయ్య జిల్లా
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొందిన పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
గుర్రంకొండ, కె.వి.పల్లె,
కలకడ బి.కొత్తకోట
ఇంటర్వ్యూ తేది : 17.06.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086

వార్త
కడప జిల్లా
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొందిన పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
ఖాజీపేట, వల్లూరు, కమలాపురం,
చెన్నూరు, కడప కలెక్టరేట్,
చింతకొమ్మదిన్నె
ఇంటర్వ్యూ తేది : 17.06.2026
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086